# అడల్ట్స్ ఓన్లీ కథ



# బెడ్‌రూమ్

స్నానం ముగించుకుని బెడ్‌రూమ్‌లోకొచ్చి చీర చుట్టుకుంటుంటే కాలింగ్ బెల్ చప్పుడు వినిపించింది. 'ఈ సమయంలో ఇంటికొచ్చేవాళ్లు ఎవరబ్బా?' అనుకుంటూ కుచ్చెళ్ళను త్వరగా మడిచి చీరకట్టు లోపలికి దోపుకుంది పరిమళ. అల్మెరా అద్దంలో తనను ఒకసారి చూసుకున్నాక, హాల్లోకి వెళ్లింది.

అప్పుడే కాలింగ్ బెల్ రెండోసారి మ్రోగింది. తలుపు తెరిచిన పరిమళ అటు చూసి ఆశ్చర్యపోయింది.

ఎదురుగా తన చెల్లెలు ప్రత్యూష చేత సూట్‌కేసు పట్టుకుని నిలబడి వుంది. ఆమె ముఖం, చేతిలోని సూట్‌కేస్ చూసాక పరిమళ మనసులో ఏదో సంశయం కదలాడింది. కానీ ఆ భావం ముఖంలో కనిపించకుండా జాగ్రత్తపడుతూ ''ఒక్కదానివే వచ్చావేంటే? మరిదిగారు రాలేదా?'' అప్పటికీ అనుమానంగా గేటు కేసి చూస్తూ అడిగింది.

''రాలేదు'' క్లుప్తంగా జవాబు చెప్పి, లోపలికి అడుగుపెట్టేసింది ప్రత్యూష.

విషయం ఇంచుమించు అర్థమైపోయింది పరిమళకు. 'ప్రత్యూష భర్తతో గొడవపడి వచ్చేసినట్టుంది. ఐనా పెళ్లయిన ఆర్నెల్లకే గొడవలేంటో?' మనసులో అనుకుంటూ ''సర్లే! స్నానం చెయ్యి'' అంది. అప్పుడే వివరాలు అడిగి తనను బాధ పెట్టడం ఇష్టం లేదు ఆమెకు.

''నాకిప్పుడంత ఓపిక లేదు. కాసేపు పడుకుంటాను'' అంటూ బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయింది ప్రత్యూష.

పరిమళ దీర్ఘంగా నిశ్వసించింది.

ఆ మధ్యాహ్నం భోజనానికి మాత్రమే గది లోంచి బయటికొచ్చింది ప్రత్యూష. అప్పుడు కూడా అక్కకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు. భోంచేయడం వెంటనే గదిలోకి దూరి తలుపేసుకోవడం చేసింది.

సాయంత్రంగా సుదర్శనరావు ఆఫీసు నుంచి ఇంటికొచ్చాడు. భార్య ముఖం చూసి ''ఏంటీ అలా వున్నావ్?'' ప్రశ్నించాడు.

''ప్రత్యూష వచ్చింది'' క్లుప్తంగా చెప్పింది పరిమళ.

''అలాగా! ఏది ఎక్కడుంది తను?'' అంటూ ఆయన హుషారుగా లేవబోతుంటే భుజం మీద చెయ్యేసి కూర్చోబెట్టిందామె.

''అంతగా సంబరపడాల్సిన విషయమేం కాదు. భర్తతో గొడవపడి వచ్చినట్టుంది''



జె. సునీల్

ఆయన ఆశ్చర్యపోయి స్వగతంగా అనుకుంటున్నట్టు ''పెళ్లయి ఆరు నెలలు కాలేదు. అప్పుడే గొడవలా?'' అన్నాడు.

''నేనూ అదే అనుకున్నాను. కానీ ఆ తర్వాత అనిపించింది, పెళ్లయిన మొదటి రోజుల్లోనే భార్యాభర్తల మధ్య గొడవలొస్తాయి. కొద్దిరోజులు గడిచాక, పిల్లలు పుట్టాక సర్దుకుపోవడం జరుగుతుంది''

''అదీ కరెక్టే. సాధారణంగా మొగుడే సర్దుకుపోతుంటాడు- నాలాగా!'' అనేసి ఆమెకేసి చూసి నవ్వాడు.

''వేళాకోళాలు తర్వాత, ముందు ప్రత్యూషను పిలిచి అసలు గొడవేంటో అడగండి''

''అంటే.. నీకేం చెప్పలేదా?''

''ఊహు! నోరు విప్పడం లేదు. గదిలో నుంచి బయటకు రావడం లేదు''

సుదర్శనరావు నెమ్మదిగా తలాడించాడు. ''సరే! నేను ముఖం కడుక్కుని వస్తాను. ఈలోపు అమ్మాయిని గదిలో నుంచి బయటకు తీసుకురా...అసలు విషయమేంటో కనుక్కుందాం'' భార్యతో ఆ మాటలు చెప్పాక ఆయన తన రూమ్‌లోకి వెళ్లిపోయాడు.

తను తిరిగి హాల్లోకి వచ్చేసరికి ప్రత్యూష గదిలో నుంచి బయటకొచ్చి సోఫాలో కూర్చుని వుంది. ''ఏమ్మా! ప్రత్యూషా! ఎప్పుడొచ్చావ్?''

''ఉదయమే వచ్చాను బావగారూ!''

''ఒక్కదానివే వచ్చావేంటి? నిరుపమ్ రాలేదా?'' పరిస్థితి అర్థమవుతున్నా అర్థం కానట్టే ప్రశ్నించాడు సుదర్శనరావు.

ప్రత్యూష మౌనంగా వుంది.

ఆయన కొద్ది క్షణాలు ఆమెనే పరిశీలనగా చూసాక పలికాడు- ''నీ ముఖం చూస్తుంటే అతడితో గొడవ పడి వచ్చినట్టుంది''

ప్రత్యూష ఇక ఆపుకోలేనట్టు ఏడ్చేసింది. ఆ ఏడుపుమధ్యనే తన బాధనూ బయటపెట్టింది. ''నేను కాదు బావగారూ! ఆయనే... ఆయనే ప్రతి రోజూ నాతో గొడవపడుతున్నాడు. ఏం కావాలన్నా తను కొనిపెట్టడు. ఎక్కడికి వెళ్లాలన్నా వద్దంటాడు. ఏది అడిగినా లేదంటాడు. నాల్గుగోడల మధ్య ఆ నరకం నేను అనుభవించలేను. నాకు.. నాకు విడాకులు కావాలి బావగారూ..''

సుదర్శనరావు భృకుటి ముడివడింది. పరిమళ అదిరిపడింది. 'వి..విడాకుల వరకూ వ్యవహారం వెళ్లిందంటే సీరియస్ వ్యవహారంగానే అర్థం చేసుకోవాలి. కాని...తను విడాకులు కావాలంటూ ఏవైతే కారణాలు చెబుతోందో ఆ కారణాలేవీ బలంగా అనిపించడం లేదు. నిరుపమ్ తనను కొట్టడం లేదు. తిట్టడం లేదు. ఆమె కావాలన్నది కొనిపెట్టడం లేదు. అతిగా షికార్లు తిరగడాన్ని ఒప్పుకోవడం లేదు. అంతే... విడాకులకు ఈ కారణాలు సరిపోతాయా?'

పరిమళ, సుదర్శనరావులు ఒకరి ముఖం మరొకరు చూసుకున్నారు.

'ప్రత్యూష చిన్నప్పటి నుంచి కాస్త గారాబంగానే పెరిగింది. పరిమళకు పెళ్లయ్యాక, చదువు కోసం సిటీకొచ్చి అక్క ఇంట్లోనే ఎక్కువ కాలం వుంది. అందువల్లనే సుదర్శనరావుకి మరదలంటే చనువు, అంతకు మించి ఆప్యాయత వున్నాయి. హైదరాబాద్‌లోనే వుండే నిరుపమ్‌తో సంబంధం కుదిర్చి పెళ్లి చేసింది వాళ్లే. ఇప్పుడు ప్రత్యూష నిరుపమ్ నుంచి విడిపోతాను అంటోందంటే...'

సుదర్శనరావు సైగను అర్థం చేసుకున్న పరిమళ, చెల్లెల్ని ఓదారుస్తూనే అడిగింది- ''అద్సరే! ఇంతకీ మీ ఇద్దరి మధ్య ఇంత గొడవెందుకొచ్చింది?''

''నేను తననేం డైమండ్స్, జ్యూయలరీ అడగలేదు. ఆషాడం డిస్కౌంట్‌లో నాలుగు చీరలు తెచ్చుకుంటానన్నాను. నెలాఖరంటూ ఒప్పుకోకపోవడమే కాదు, సమయంగాని సమయంలో విసిగిస్తున్నానంటూ చెయ్యి చేసుకున్నారు'' ప్రత్యూష మరోసారి పెద్దగా ఏడ్చింది.

ఇక తనతో మాట్లాడవలసిందేమీ లేదని అర్థమయ్యాక, సుదర్శనరావు నిరుపమ్‌ని కలుసుకోవాలని అనుకున్నాడు.

★ ★ ★

''సిగ్గు విడిచి చెపుతున్నానన్నయ్యా! పడకగది అంటేనే నాకో నరకంలా అనిపిస్తోంది''

''అదేంటి నిరుపమ్! అలా అంటావ్?'' అతడికేసే చూస్తూ అడిగాడు సుదర్శనరావు.

''మరి... తను పగలు కోరికలు ఏకరువు పెడుతుంది. రాత్రి పడకమీద అలిగి పక్కకి తిరిగి పడుకుంటుంది. ఏదో సర్ది చెప్పబోతూ దగ్గరకు తీసుకుందామంటే విదిలించి కొడుతుంది. ఎంతయినా వయసులో వున్నవాడిని. రకరకాల టెన్షన్స్‌తో ఇంటికొచ్చాక, భార్య అలా చేస్తే ఇక మగాడికి రిలాక్సేషనేముంటుంది? ఆడది పడకగదిలో బెట్టుచేస్తూ, బ్లాక్‌మెయిల్ చేస్తే ఆ మగాడు ఎక్కువకాలం భరించలేడు.. అందుకే... అందుకే నిన్న రాత్రి సహనం నశించి చెయ్యి చేసుకున్నాను''

సుదర్శనరావు సమస్యకు మూలం ఏమిటో అర్థమైపోయింది. ''సర్లే నిరుపమ్! తను చిన్నపిల్ల. తనకు



## కొత్తదనం

మనమేదైనా అనుకుంటే పైనుంచి తథాస్తు దేవతలు ఉంటారని అంటుంటారు. అందుకేనేమో ఎప్పుడూ నెగిటివ్‌గా ఆలోచించకూడదంటారు. కొత్తదనంతో కూడిన సినిమాలకి ఎప్పుడూ ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెబుతున్నారు కర్మా ఎంటర్‌టైన్‌మెంట్స్ వారు. అమీషాపటేల్, జయప్రద, సంజయ్‌దత్ తదితరులు నటిస్తున్న 'తథాస్తు' చిత్రం అన్నివర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందని చెబుతున్నారు. అందాల హీరోయిన్ అమీషాపటేల్ ఈ చిత్రంలో కొత్తగా కన్పిస్తుందట. ఈకొత్తదనం ఈ చిత్రానికి ఏమేరకు ఉపయోగపడుతుందో చూడాలి మరి!

చెప్పాల్సిన తీరులో చెప్పి పంపిస్తాం. నువ్వూ ఆవేశపడకుండా వుంటే మంచిదని నా ఉద్దేశం''

''నేను తనని అర్థం చేసుకున్నాను కాబట్టే ఇంత కాలం ఆవేశపడలేదు. ఇకమీదట నన్ను అర్థం చేసుకోవలసిన బాధ్యత తనదే''

అదే నిజమనిపించింది సుదర్శనరావుకి. 'ఒక విధంగా చూస్తే నిరుపమ్ తప్పేమీ లేదు. మగాడు ఎక్కడైనా ఓర్పును చూపించగలుగుతాడుగానీ, పడక గదిలో ఆవేశాన్ని అదుపు చేసుకోలేడు. ఈ విషయాన్ని ప్రత్యూషే అర్థం చేసుకోవాలి.'

ఇంటికొచ్చిన సుదర్శనరావు విషయమంతా వివరంగా పరిమళకు చెప్పాడు.

''ఆడది మగాడిని గుప్పెట్లో పెట్టుకోవాలన్నా అడిగినవన్నీ కొనిపించుకోవాలన్నా పడకగదే సరైన ప్లేస్ అనేది కొందరి నమ్మకం. పడకగదిలో మగాడిని మెప్పించాలేగాని నొప్పించకూడదు. అలిగొచ్చుగానీ, అర్థం చేసుకోకుండా విషయాన్ని సాగదీసి తెగేలా చేయకూడదు. మన ప్రత్యూష ఈ విషయంలో బేలన్స్ తప్పిపోయిందేమోననిపిస్తోంది'' సాలోచనగా పలికింది పరిమళ.

''యూ ఆర్ రైట్. ఒక విధంగా చెప్పాలంటే ప్రత్యూష భర్తను బెడ్‌రూమ్‌లో బ్లాక్‌మెయిల్ చేస్తోంది'' అని ఆగి, ఆ తర్వాత ప్రశ్నించాడు... ''మరి మనమిప్పుడేం చేద్దాం?''

పరిమళ కొద్ది క్షణాలు మౌనంగా వున్నాక నవ్వుతూ అంది ''ఏదో చేద్దాం. ప్రత్యూషను మారుద్దాం''

★ ★ ★

ఉదయం నిద్రమత్తులో వున్నప్పుడే అక్కాబావల గొంతులు కాస్త పెద్దగా వినిపించాయి. దాంతో ప్రత్యూష కాస్త ఉలిక్కిపడి లేచి కూర్చుంది.

''మీరెన్నయినా చెప్పండి... ఈరోజు నేను షాపింగ్‌కి వెళ్లి తీరుతాను'' అది అక్క గొంతు.

''ఈ నెలలో అవసరమైన ఖర్చులు చాలా వున్నాయి. అనవసర ఖర్చులు అస్సలు ఒప్పుకోను''

''అంటే.. నేను పెట్టేది అనవసరం, మీరు చేసేది మాత్రమే అవసరమైన ఖర్చా?''

''మాటకు మాట రెట్టించొద్దు'' బావగారి గొంతు తీవ్రస్థాయిలో పలికింది.

''మాటలే లేనప్పుడు నేనింక ఈ ఇంట్లో వుండడమెందుకు? నన్ను మా పుట్టింటికి పంపించేండి'' పరిమళ చాలా కఠినంగా పలికింది.

'ఛెళ్.'

పరిమళకేమో తెలియదు, ప్రత్యూషకు గుండె ఆగినట్టనిపించింది. 'బావగారి గురించి తనకు బాగా తెలుసు. ఆయనకు అంత కోపం రావడం చాలా అరుదు. అందులోనూ చెయ్యి చేసుకునేంత కోపం అంటే...'


ప్రత్యూష కాస్త తటపటాయిస్తూనే గదిలో నుంచి బయటకెళ్లింది. మరదలిని చూడగానే ఆయన గదిలోకి వెళ్లిపోయాడు.

బావగారు ఆఫీసుకెళ్లాక ప్రత్యూష అక్కను అడిగింది- ''బావగారికి అంత కోపం ఎందుకొచ్చింది?''

పరిమళ ముక్కు చీదింది. ''ఈ మగాళ్లంతా ఇంతేనమ్మా. షాపింగ్‌కి వెళ్తానంటే చెంప పగుల కొట్టాడాయన. అందులోనూ ఈమధ్య ఈయనకు కోపం బాగా ఎక్కువయింది''

ప్రత్యూషకు కూడా బావగారి మీద కాస్త కోపమొచ్చింది. ఆ సాయంత్రం బావగారి ఆఫీసు నుంచి తిరిగొచ్చాక తనూ కాస్త ముభావంగానే మసలుకుంది.

రాత్రికి భోజనాలయ్యాయి. ప్రత్యూష తన గదిలోకెళ్లి తలుపేసుకుంది. పగలంతా ఎక్కువ సమయం నిద్రపోతుండడంతో అందులోనూ గదిలో ఒంటరిగా పడుకోవాల్సి రావడంతో త్వరగా నిద్ర రావడం లేదు. అటు ఇటూ దొర్లింది. మనసంతా ఏదో తెలియని ఇబ్బందికర భావం. తనువేమో బరువవుతున్న ఫీలింగ్. ఎందుకో ఆ సమయంలో ఆమెకు నిరుపమ్ గుర్తుకొచ్చాడు. అతడు తనను దగ్గరగా తీసుకోవడం, ఆప్యాయంగా ముద్దుపెట్టుకోవడం, ఆవేశంగా కలియబడి సుఖాలతీరాలకి తీసుకెళ్లడం, అలసిన తన శరీరాన్ని అతడికి దగ్గరగా తీసుకుని సేద తీర్చడం... అన్నీ.. అన్నీ... గుర్తుకొస్తున్నాయి.



## ఎదురుదెబ్బ

**జీవితం అన్నాక ఎదురుదెబ్బలు తప్పవు. ఇప్పుడు అయేషాటకియా కొంచెం డిప్రెషన్‌లో ఉన్నట్టుంది. 'సూపర్' చిత్రం సక్సెస్ అయి ఉంటే ఆమెకి తెలుగులో మరిన్ని అవకాశాలు వచ్చి ఉండేవేమో! అయితే బాక్సాఫీస్ వద్ద బోల్తాపడిన ఈ చిత్రం ఆమె అవకాశాల మీద చన్నీళ్ళు జల్లినట్టయింది. తాజాగా ఆమె నటిస్తున్న 'హోం డెలివరీ' చిత్రంపై అంతగా దృష్టిని కేంద్రీకరించలేకపోతోంది. ఈ చిత్రం షూటింగ్ లేటవ్వడంతో అయేషా ఇబ్బందిపడుతోంది.**

ఆ జ్ఞాపకాల ప్రవాహంలో కొట్టుకుపోతుంటే చిన్న డిస్టర్‌బెన్స్. పక్క గదిలో ఏదో అలికిడి. ఆ అలికిడికి కారణం అక్కాబావలేనన్న విషయం అర్థమవుతూనే వుంది. ఆ అలికిడి అదోలా, గమ్మత్తుగా వుండి ఏదో తెలియని అలజడి రేపుతోంది.

తను పెళ్లికాక ముందు కూడా ఆ ఇంట్లోనే వుంది. కానీ అప్పుడెప్పుడూ తనకిలాంటి అలికిడి వినిపించలేదు. మరి ఇప్పుడు...?

అంతలోనే ఆమెకు చిన్న అనుమానం కలిగింది. 'అవునూ! ఉదయం అక్కాబావలు పెద్దగా గొడవపడ్డారు కదా! మరి ఇంత త్వరగా కలిసిపోయారా? కలిసిపోకపోతే ఈ గుసగుసలు, అదోలాంటి నవ్వులు, తీయని మూల్గులు ఎలా వస్తాయి?

ఒకవైపు అనుమానం, మరోవైపు ఆసక్తి ఆమెను నిలువనీయ లేదు. ఆమె మంచం దిగింది. కానీ అంతలోనే సంస్కారం సంశయంగా మారింది. అయితే ఆసక్తి సంశయాన్ని పక్కనపెట్టేలా చేసింది. ఆమె తలుపు దగ్గరగా నడిచింది. కొద్ది సెకనులు ఆలోచించాక తలుపు గడియ తీసింది.

చప్పుడు చేయకుండా మెల్లగా అక్కా-బావల బెడ్ రూమ్ వైపు అడుగు వేసింది.

గుసగుసల, నిట్టూర్పుల శబ్దం మరింత దగ్గరవుతుంటే ఆమె గుండె వేగం క్రమంగా పెరిగిపోసాగింది. ఆమె వారి పడకగది దగ్గరగా వెళ్లింది. శబ్దాలను బట్టి లోపలి దృశ్యం రసకందాయకంగా వున్నట్టు అర్థమైపోయింది. అనుమానం తీరిపోయింది. కానీ ఆసక్తి అలాగే మిగిలిపోయింది.

అప్పుడే తన అక్క గొంతు వినిపించింది ''ఉదయం నేను మీకు బాగా కోపం తెప్పించినట్టున్నాను.. నన్ను క్షమించండి''

''లేదు.. లేదు... నువ్వే నన్ను క్షమించాలి. మీ చెల్లెలు ఇంట్లో వున్న విషయం కూడా మరిచిపోయి నేను నీ మీద చెయ్యి చేసుకున్నాను'' అది బావగారి గొంతు.

'ఓహో! వీరిద్దరూ ఒకరికొకరు క్షమాపణలు చెప్పేసుకుంటున్నారన్నమాట! అసలింత త్వరగా ఇదెలా సాధ్యం?' ఆమె ఉత్సుకత ఆపుకోలేక అటు ఇటు చూసింది. కిటికీ ఓ రెక్క తెరిచే కనిపించింది. ఉత్సుకత విచక్షణను జయించింది.

ప్రత్యూష కిటికీ దగ్గరగా వెళ్లి లోపలికి తొంగి చూసింది. గుండె ఒక్కసారిగా ఆగిపోయినట్టుగా అనిపించింది. కనురెప్పలు మాత్రం కదలడం మానేసాయి.

పరిమళ వంటి మీద చీర లేదు. అది జారి మంచం కింద పడివుంది. లంగా, జాకెట్ మీద తన అక్క వంటి షేపును చూస్తూ ఆమె అనుకుంది. 'పెళ్లయి ఆరేళ్లయినా తను బాడీని బాగా మెయిన్‌టెయిన్ చేస్తోంది. అదేదో సోపు అడ్వర్టయిజ్‌మెంట్ లోలా ఆరేళ్ల పాప వచ్చి 'మమ్మీ' అంటే, ఏవిటీ ఈవిడకు పెళ్లయిందా అని ఆశ్చర్యపోయిన జనాన్ని గుర్తుకుతెస్తూ అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఇక ఆయనగారికి వంటి మీద లుంగీ మాత్రమే వుంది. కానీ ఆయన కాళ్లు, ఆమె కాళ్లను రాపాడించినందు వల్ల కాబోలు ఆ లుంగీ చెదిరిపోయి కనిపిస్తోంది. వత్తిగిలి పడుకుని వున్న వారిద్దరి మధ్యా గాలి కూడా చొరబడలేదేమోనన్నంత గట్టిగా హత్తుకుపోయి వున్నారు. ఒకరి చేతులు మరొకరి వంటి మీద తమకంగా తడుముతుంటే పెదాలు ముద్దు ముద్దరలు అద్దుతున్నాయి.

ఆయన చప్పున ఆమెను తన మీదకు లాక్కున్నాడు.

అప్పుడే ప్రత్యూషకు మెదడు పనిచేయసాగింది. 'అక్కయ్యకు ఇప్పుడు ఎంత గొప్ప ఛాన్స్, ఈ మూడ్‌లో తను షాపింగ్ గురించి ప్రస్తావిస్తే, బావగారు చచ్చినట్టు ఒప్పుకుని తీరతారు. పరిమళ ఇప్పుడే... ఇదిగో ఇప్పుడే 'రేపు షాపింగ్‌కి వెళ్దామండీ' అని అనేస్తే బాగుణ్ణు' అనుకోసాగిందామె.

కానీ పరిమళ... నెమ్మదిగా భర్త మీదకు ఒరిగింది. అతడి నుదుట మీద ముద్దు పెట్టింది.

చూస్తున్న ప్రత్యూషకు మొదటిసారి కాస్త సిగ్గు అనిపించింది. కానీ అంతలోనే కర్తవ్యం గుర్తుకొచ్చింది. 'ఈ క్షణమే అక్క ముందుకెళ్లి అక్కా! మగాడి ఆవేశంతో ముడిపెట్టి మన కోరికలు తీర్చుకోవాలి. రేపటి షాపింగ్ గురించి ఇప్పుడే అడుగు. ఈ క్షణమైతే బావగారు ఏమడిగినా కాదనరు..ప్లీజ్! అడిగేయ్' అని చెప్పాలనిపించింది. కానీ అలాంటి స్థితిలో వారి మధ్యకు వెళ్లటం సబబు కాదని ఆగిపోయింది.

ఇంకో నిమిషంలో అక్కడేం జరగబోతుందో అర్థమైపోయింది ప్రత్యూషకు. ఆ స్థితిలో కూడా స్త్రీ సహజమైన విచక్షణాజ్ఞానం ఆమెను అక్కడి నుంచి అడుగు పక్కకు వేసేలా చేసాయి. కాకపోతే ప్రత్యూష అనుకుంది- 'మంచి మూడ్‌లో మొగుడిని ఎలా లొంగదీసుకోవాలో మా అక్కయ్యకు తెలిసినట్టు లేదు. రేపు కాస్త క్లాస్ తీసుకోవాలి..'

★ ★ ★

''పరిమళా! నేను ఆఫీసుకి వెళ్లొస్తాను''

''పోపు చూస్తుండవే..'' అని చెల్లెలికి చెప్పి, హాల్లోకి వచ్చింది పరిమళ. ఆమె భర్త దగ్గరగా వెళ్లి ఎదురుగా నిలబడితే ఆయన ఆమె నడుము చుట్టూ చేతులేసి దగ్గరగా తీసుకుని నుదుట మీద వెంటనే పెదవుల మీద ముద్దుపెట్టి వదిలాడు.

అప్పుడే వంటగదిలో నుంచి వాకిట వరకూ వచ్చి అటు చూసిన ప్రత్యూష కంటపడిందా దృశ్యం.

సిగ్గుపడాలో, చిరాకు పడాలో తెలియక వెంటనే రెండడుగులు వెనక్కు వేసింది.

నిముషం తర్వాత పరిమళ వంటగదిలోకి వచ్చింది. అప్పటికే కూరకు పోపు పెట్టడం అయిపోవడంతో వంటగది సర్ది చెల్లెలితో సహా హాల్లోకి వచ్చింది.

సోఫాలో కాసేపు రిలాక్స్‌గా కూర్చున్నాక అప్పటి వరకూ అతికష్టం మీద అణచుకుని వున్న ప్రత్యూష ఇక ఆపుకోలేక అడిగేసింది- ''అక్కా! నువ్విలాగే వుంటే ఎప్పటికీ బాగుపడలేవ్''

పరిమళ చెల్లెలి ముఖంలోకి విస్మయంగా చూసింది. ''నేనేం చేసానే?'' అంది.

ఈసారి జవాబు చెప్పడానికి ప్రత్యూష కాస్త ఇబ్బంది పడింది. తాను మనసులో మాట అడగాలనుకుంటే, రాత్రి తను చూసిన దృశ్యం చెప్పాలి. తను ఆ దృశ్యం చూసానంటే అక్క ఇబ్బంది పడుతుందా? కాస్త బేలన్స్‌గా మాట్లాడితే ఇబ్బందేమీ వుండదులే!

''ఏం చేయడమేమిటి? షాపింగ్ తీసుకెళ్లమంటే నిన్న బావగారు నీ చెంప ఛెళ్లుమనిపించారా?''


''అవును''

''అలాంటి వాడితో రాత్రి... ఏదో చప్పుడవుతున్నట్టనిపించి రాత్రి హాల్లోకి వచ్చానులే.. నేనేం చూడలేదనుకో.. కానీ అర్థమైంది. రాత్రి బావగారితో రాజీపడిపోయావని''

''ఆగాగు...'' ప్రత్యూష మరింకా

## కొత్తపిలుపు

**అగ్రశ్రేణి హీరోయిన్లలాగే తనకి అదృష్టం ఉందని నిరూపించుకోవాలనుకుంటోంది సెలీనా జైట్లీ. ఇప్పటికే తన అందంతో అందరి దృష్టిలో పడిన సెలీనా ఇప్పుడు ఐశ్వర్యారాయ్, మల్లికా షెరావత్‌ల లాగే అంతర్జాతీయస్థాయిలో పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలని భావిస్తోంది. అందుకేనేమో ఇప్పుడామె హాలీవుడ్ సినిమాలు బాగా చూస్తోంది. హాలీవుడ్ హీరోలు జాన్ కుషాక్, బిల్ కుషాక్‌లు ఈమెతో సన్నిహితంగా ఉంటున్నట్టు భోగట్టా.**




మాట్లాడబోతుంటే పరిమళ ఆపింది.

''కాదు.. నేను రాజీ పడలేదు'' ప్రత్యూష కళ్లప్పగించి 'మా అక్కయ్య మరీ ఇలా అబద్ధాలు చెపుతుందేంటి?' అని అనుకుంటూ వుంటే వాక్యం పూర్తి చేసింది.. ''మేమిద్దరం సుఖాలను పంచుకున్నాం''

ప్రత్యూషకు ఆమె ఏం చెప్పిందో మొదట అర్థం కాలేదు. అర్థం కాగానే కొద్దిగా తడబడింది. అప్పటికీ తన కోణమే కరెక్టు అన్నట్టు వాదనకు దిగింది. ''అదే.. అదే.. నేనూ అనేది. మగాడిని కొద్ది రోజుల పాటు ఆ సుఖానికి 'దూరం' చేస్తే అప్పుడు.. అప్పుడే అతడికి ఆడదాని విలువేంటో తెలిసి వస్తుంది. మన విలువ తెలిసాక అతడు మనం ఎలా చెపితే అలా చేస్తాడు''

పరిమళ అదోలా నవ్వింది. ''ఒకవేళ అతడు మన విలువ తెలుసుకోకుండా, మన మీదనే విరక్తి పెంచుకుంటే?''

ప్రత్యూష నోట మాట రాలేదు. అప్పటివరకూ ఆమె ఒకే కోణంలో ఆలోచిస్తోంది. అక్క నోట ఆ మాట రావటంతోనే మెదడు చిట్లి మరో దృశ్యం కన్నుల ముందు ఆవిష్కరించింది.




అప్పుడే పరిమళ చెల్లెలి భుజం మీద చెయ్యేసి చెప్పింది. ''చూడు ప్రత్యూషా! పడకగది అనేది పంచుకోవలసిన ఆనందాలకు ఆలయమేగానీ డిమాండ్స్ నెరవేర్చుకోవడానికి ఉపయోగపడే వేదిక కాదు. శారీరక అవసరాలతో ముడిపెట్టి పడకగదిలో మగాడిని బ్లాక్‌మెయిల్ చేయాలనుకుంటే, ఆ మగాడికి ఆడదాని మీద మనసు విరిగిపోతుంది. భార్య మీద మనసు విరిగిన భర్త ఏం చేస్తాడో నీకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు నీ భర్త 'హమ్మయ్య! నా పెళ్లాం వెళ్లిపోయింది. అంతే చాలు' అనుకుంటూ హాయిగా కాలం గడిపేస్తాడు. కాబట్టి బెడ్‌రూమ్‌ని బ్లాక్‌మెయిల్‌కి ముడిపెట్టొద్దు. ఆ గదిని ఆనందాలకు నిలయంగా, భార్యాభర్తలు మనసు విప్పి మాట్లాడుకునే మంచి చోటుగానే వుండనివ్వు''

ప్రత్యూషకు తను చేసిన తప్పేమిటో అర్థమైంది.

ఆ మధ్యాహ్నమే ఆమె సూట్‌కేస్ పట్టుకుని తనింటికి వెళ్లిపోయింది.

సాయంత్రం సుదర్శనరావు ఆఫీసు నుంచి ఇంటికి రాగానే పరిమళ ఎదురెళ్లి ఆయన మెడచుట్టూ చేతులేసి చెప్పింది- ''రాత్రి కాస్త ఇబ్బందిగా ఎక్స్‌పోజ్ చేస్తేనేం నా చెల్లెలి సంసారం బాగుపడింది. అది ఇంకెప్పుడూ బెడ్‌రూమ్‌లో మొగుడిని బ్లాక్‌మెయిల్ చేయదు. తనకిప్పుడు బెడ్‌రూమ్ విలువ బాగా తెలిసింది''

''మరిక ఆలస్యమెందుకు? మనమూ బెడ్‌రూమ్ విలువ తెలుసుకుందాం పద'' అంటూ ఆమె నడుము చుట్టూ చేతులు బిగించి పడకగది వైపు నడిపించసాగాడు.

☆

## బ్యూటిఫుల్ భూమిక!

ప్రతి పురుషుని గెలుపు వెనుక ఒక స్త్రీమూర్తి ఉంటుందంటారు. అలాగే ప్రతి స్త్రీ విజయాన్ని ప్రభావితం చేసే పురుషులు కొంతమందైనా ఉంటారు. ఇప్పుడు భూమిక చావ్లా జీవితాన్ని ఆమె బాయ్‌ఫ్రెండ్ భరత్‌ఠాగూర్ నిర్దేశిస్తున్నాడు. ఆమె జీవనసరళిని ప్రభావితం చేస్తున్నాడు. ఆమె టెన్షన్లకి గురికాకుండా యోగా, ప్రాణాయామం, డైటింగ్‌లు చేయిస్తున్నాడు. అందుకేనేమో ఇప్పుడామె చాలా ప్రశాంతంగా ఉంటోంది. అంతేకాదు స్లిమ్‌గా కూడా తయారయ్యింది.

